క్లుప్తంగా

ప్రజలకు రక్షిత తాగునీరు అందించాలి



గరికపాడు(కాకుమాను): రోజూ గ్రామ ప్రజలకు సురక్షితమైన రక్షిత తాగునీరు అందించే విధంగా పంచాయతీ కార్యదర్శులు తగిన చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ కె.యుగకీర్తి అన్నారు. మండలంలోని గరికపాడులోని తాగునీటి చెరువు, ఫిల్టర్ బావులను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. ప్రస్తుతం గ్రామాలలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రోజూ గ్రామస్తులు సురక్షితమైన తాగునీరు అందించాలన్నారు. తప్పని సరిగా నీటిని క్లోరినేషన్ చేసి సరఫరా చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డెప్యూటీ ఎంపీడీఓ రవిబాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమేష్, తదితరులు ఉన్నారు.

మేదరమెట్ల సురేష్‌పై చర్యలు తీసుకోవాలి

కాకుమాను: వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయ కర్త బలసాని కిరణ్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మేదరమెట్ల సురేష్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ సీపీ జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు నల్లమోతు శివరామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోజు రోజుకు టీడీపీ ఆగడాలు అధికమవుతున్నాయని, ముఖ్యంగా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలే టార్గెట్‌గా పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. ఎన్నికల హామీలను నెరవేర్చక పోగా ఇదేమిటని ప్రశ్నించే వారిపై దాడులకు పాల్పడుతున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మేదరమెట్ల సురేష్‌పై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉన్నారు.

నేటి ధర్నాను జయప్రదం చేయండి



పెదకాకాని: భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో శనివారం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పొన్నూరు నియోజవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ అన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించటం నిలిపివేయాలని.. పెంచిన విద్యుత్ సర్దుబాటు ఛార్జీలను తగ్గించాలన్న డిమాండ్లతో శుక్రవారం కరపత్రాల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో విద్యుత్తు సర్దుబాటు ఛార్జీల పేరుతో రూ.15,485 కోట్ల భారం ప్రజలపై మోపిందన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి రెంటాల కుమారి, నాయకులు కేతినేని అగస్టీన్, దర్శి లింగారావు, రామిశెట్టి శ్రీనివాసరావు, బొట్టు శ్రీనివాసరావు, సీహెచ్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం తరలింపు

పెదకాకాని: అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న ఇద్దరి వ్యక్తులను అదుపులోకి తీసుకున్న సంఘటన నంబూరు అడ్డరోడ్డు వద్ద చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గుంటూరు నల్లచెరువుకు చెందిన ఏరువ వివేకానందరెడ్డి, తల్లపురెడ్డి సుధాకరరెడ్డిలు దుగ్గిరాల నుంచి 50 కిలోలు గల 85 రేషన్ బియ్యం బస్తాలను పెదకాకాని మండలం, నంబూరు మీదుగా చిలకలూరిపేట తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ముందస్తు సమాచారం మేరకు తనిఖీలు చేపట్టిన పోలీసులు గురువారం అర్ధరాత్రి నంబూరు అడ్డరోడ్డు వద్ద వారిని అదుపులోకి తీసుకుని రేషన్‌బియ్యం స్వాధీనం చేసుకున్నారు.

ఓబీ ఎన్నికకు అధికారులకు సంబంధం ఏమిటి!

ప్రత్తిపాడు: సెర్ప్ వ్యవస్థలో కీలకమైన బైలాను డీఆర్‌డీఏ పీడీ నుంచి సీసీల వరకూ అందరూ ఉల్లంఘిస్తున్నారని.. అసలు గ్రామైఖ్య సంఘం ఓబీ ఎన్నికకు అధికారులకు సంబంధం ఏమిటని డ్వాక్రా మహిళలు ప్రశ్నించారు. ప్రత్తిపాడు మండలం పెదగొట్టిపాడు గ్రామానికి చెందిన రాధాకృష్ణ గ్రామైఖ్య సంఘంలో గత కొద్ది నెలలుగా వివాదం నడుస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సంఘానికి చెందిన కొందరు డ్వాక్రా మహిళలు ఎంపీడీవోను కలిసి తమ సమస్యను లిఖితపూర్వకంగా వివరించారు. అనంతరం కార్యాలయం బయట మహిళలు మీడియాతో మాట్లాడారు.

నిరుపయోగంగా ఆర్టీసీ బస్టాండ్

- ప్రయాణికులకు తప్పని అవస్థలు
- కాలకృత్యాలకూ ఇక్కట్లే..
- పట్టించుకోని పాలకులు, అధికారులు



పెదకాకానిలో నిరుపయోగంగా బస్టాండ్

పెదకాకాని: నిత్యం ప్రయాణికులతో సందడిగా ఉండే పెదకాకాని ప్రధాన సెంటర్‌లో నిలువ నీడ కరువైంది. సుమారు 25 వేల మంది జనాభా ఉన్న పెదకాకాని గ్రామంలో 3 ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు శివాలయం, బాజీబాబా దర్గా, ఏసుప్రభువు తోట ఉన్నాయి. దీంతో రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు ఇక్కడికి వస్తూ ఉంటారు. ముఖ్యంగా శని, ఆది, సోమవారాల్లో శివాలయానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఆది, సోమవారాలతో పాటు ప్రతి నెలా రెండో శనివారం పెదకాకాని తోటకు రాష్ట్ర వ్యాప్తంగా భక్తులు ప్రార్థనలకు వస్తూ ఉంటారు. అలానే బాజీబాబా దర్గాకు శుక్రవారం, ఆదివారం వచ్చే భక్తులు సంఖ్య అధికంగా ఉంటుంది. గ్రామ ప్రజలతో పాటు పుణ్యక్షేత్రాలకు వచ్చే ప్రయాణికులకు సైతం పెదకాకాని సెంటర్‌లో బస్టాండ్ కాదు కదా కనీసం నిలువ నీడ కూడా లేకుండా పోయింది.

మండుటెండలకు చెట్లే దిక్కు..

చుట్టు పక్కల గ్రామాల ప్రజలు వారి అవసరాల నిమిత్తం మండల కేంద్రమైన పెదకాకాని ప్రభుత్వ కార్యాలయాలకు, అవసరాలకు వచ్చి వెళుతుంటారు. ఉదయం, సాయంత్రం స్కూళ్లు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులతో ఈ రోడ్డు మరింత రద్దీగా మారుతుంది. రోడ్డుపైనా బస్సులు, ఆటోలు నిలిపి ప్రయాణికులను ఎక్కించుకోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుంది. ఎండకు వెనిగండ్ల వైపు ఉన్న రోడ్డులో జాతీయ నాయకుల విగ్రహాలు, అక్కడ నాటిన మొక్కల చాటున ప్రయాణికులు నిలబడుతున్నారు. శివాలయం రోడ్డు వైపున



ప్రధాన సెంటర్‌లో రోడ్డుపైనే నిలుపుతున్న ఆటోలు, ఆర్టీసీ బస్సులు

అయితే పరిస్థితి మరీ దారుణం. ఎండైనా, వానైనా రోడ్డుపైనే నిలబడాల్సిందే. పెదకాకాని సెంటర్‌లో ప్రయాణికులకు కనీస అవసరాలైన మరుగుదొడ్లు ఏర్పాటు చేయడంలో పాలకులు, అధికారులు విఫలమవుతున్నారు. ముఖ్యంగా మహిళలు కాలకృత్యాలు తీర్చుకునేందుకు చెప్పలేని అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

రోడ్డుపైనే వాహనాల నిలుపుదల..

పెదకాకాని సెంటర్ నుంచి అర కిలోమీటర్ దూరంలో విశాలమైన ప్రదేశంలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మించారు. గత కొన్నేళ్లుగా ఆ బస్టాండ్ నిరుపయోగంగా మారింది. బస్టాండ్ అనుకుని ఉన్న సర్వీసు రోడ్డులో నిత్యం తిరిగే ఆర్టీసీ బస్సులు సైతం బస్టాండ్ లోనికి రావడంలేదు. ఏసుప్రభువు తోటకు వచ్చే ప్రయాణికుల కోసం ఆది, సోమ, రెండో శని వారాల్లో వాహనాలు ఆగినా ట్రాఫిక్‌కు ఇబ్బంది. బస్టాండ్ ఆవరణలో వ్యాపారుల నుంచి అద్దెలు వసూలు చేయడంపై ఉన్న శ్రద్ధ బస్టాండ్ అభివృద్ధికి, ప్రయాణికుల సౌకర్యాలపై లేకపోయిందని.. త్వరితగతిన ఈ సమస్యలను పరిష్కరించాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

కాకుమాను: అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. పెదనందిపాడులోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం సీపీఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామారావు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఎన్నికల హామీలను పూర్తిగా అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈనెల 9వ తేదీన చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మె పోస్టర్‌లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల



పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న నాయకులు

కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు, సీపీఎం సభ్యులు జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, దేవరకొండ శ్రీనివాసరావు, కాపు వెంకట సుబ్బారావు, నల్లమోతు రాజేంద్ర, పోపూరి సుధీర్, మర్రి లక్ష్మీ, పి.భువనేశ్వరి, షేక్ షమి తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌పై దాడిలోనూ రెడ్‌బుక్ రాజ్యాంగం



చేబ్రోలు: రెడ్‌బుక్ రాజ్యాంగం అమలులో భాగంగానే మన్నవ గ్రామ దళిత సర్పంచ్ బొనిగల నాగమల్లేశ్వరరావుపై టీడీపీ నాయకులు దాడి చేశారని చేబ్రోలు మండల వైఎస్సార్‌సీపీ, ఎస్సీ సెల్ నాయకులు తీవ్రంగా ఖండించారు. మండల కేంద్రమైన చేబ్రోలు మెయిన్ రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహం సెంటర్‌లో శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. మన్నవ గ్రామ సర్పంచ్‌పై టీడీపీ నేతల దాడికి పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ బాధ్యత వహించాలని వైఎస్సార్‌సీపీ పొన్నూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొక్కిలగడ్డ కిరణ్ కుమార్ అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆళ్ల శ్రీరామిరెడ్డి, వైస్ ఎంపీపీ పసుపులేటి శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు పి.కోటేశ్వరరావు, బి.నాగేశ్వరరావు, అప్పిరెడ్డి, కొల్లి శేషిరెడ్డి, వెంకట్రావు, పోలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బలసానిపై అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రత్తిపాడు: వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా ప్రత్తిపాడు సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్‌పై సోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పార్టీ శ్రేణులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇటీవల మరణించిన సింగయ్య భార్య లూర్దుమేరి మీడియాతో మాట్లాడుతున్న సమయంలో వెనుక నిలబడిన బలసాని కిరణ్ కుమార్‌ను ఉద్దేశించి సోషల్ మీడియాలో మేదరమెట్ల సురేష్ అనే టీడీపీ సానుభూతిపరుడు అసభ్య పదజాలంతో దూషించాడు. ఈ నేపథ్యంలో సురేష్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల పోలీస్ స్టేషన్లలో ఆయా మండలాల మండల పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో, ఎస్సీసెల్ నాయకులు, కార్యకర్తలు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేశారు.

■ నల్లపాడు స్టేషనులో సీఐ వంశీధర్‌కు ప్రత్తిపాడులో ఎస్ఐ కె.నాగేంద్రకు, పెదనందిపాడులో ఎస్ఐ మధుపవన్‌కు, కాకుమాను,



ఎస్ఐకు ఫిర్యాదు చేస్తున్న ప్రత్తిపాడు మండల నాయకులు

వట్టిచెరుకూరుల్లో విధుల్లో ఉన్న సిబ్బందికి, పార్టీ నాయకులు ఫిర్యాదులు అందించారు. కార్యక్రమాలలో మండల పార్టీ అధ్యక్షులు చల్లా హనుమంతరావు, కాశిం పీరా, నల్లమోతు శివరామకృష్ణ, మన్నవ వీరనారాయణ, రాష్ట్ర మహిళా విభాగం నాయకురాలు పిల్లి మేరి, ఆయా విభాగాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యువతకు ప్రేరణ అల్లూరి సీతారామరాజు



అల్లూరికి నివాళులర్పిస్తున్న కళాశాల చైర్మన్ మలినేని పెరుమాళ్లు

ప్రత్తిపాడు: యువతకు ప్రేరణ అల్లూరి అని మలినేని కళాశాల చైర్మన్ మలినేని పెరుమాళ్లు అన్నారు. వట్టిచెరుకూరు మండలం పుల్లడిగుంటలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ పెరుమాళ్లు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూల మాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఆయా విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో..

గుంటూరు రూరల్ మండలం లాంఫాంలోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో శుక్రవారం అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా



నివాళులర్పిస్తున్న ఎంపీడీవో శివపార్వతి

నిర్వహించారు. రిజిస్ట్రార్ డాక్టర్ జి.రామచంద్ర రావు సీతారామరాజు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పరిశోధన సంచాలకులు డాక్టర్ పి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ.. భావితరాలు అల్లూరి పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.

ప్రత్తిపాడు: పోరాట స్ఫూర్తికి ప్రతీక మన్యం వీరుడు అల్లూరి అని ఎంపీడీవో కె.శివపార్వతి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. తెల్లదొరలపై పోరాటం చేసిన వీరుడు అల్లూరి అని శివపార్వతి కొనియాడారు. కార్యక్రమంలో తిక్కిరెడ్డిపాలెం సర్పంచ్ మాకినేని జగన్ మోహన్ రావు, పంచాయతీ కార్యదర్శి మాధవి, మండల పరిషత్ కార్యాలయ, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత నేడు

కాకుమాను: విద్యుత్ లైన్ల మరమ్మతుల దృష్ట్యా పలు గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆ శాఖ ఏఈ పఠాన్ మౌలాలీ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొమ్మూరు, పెద్దివారిపాలెం, గార్లపాడు గ్రామాలలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన తెలిపారు.

ఇంటి వద్దనే చెత్తను వేరు చేయాలి

ప్రత్తిపాడు: ఇంటి నుంచి ఉత్పన్న మయ్యే వ్యర్థాలను తడి చెత్త, పొడి చెత్తగా ఇంటి వద్దనే మహిళలు వేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని ఎంపీడీవో కె.శివపార్వతి అన్నారు. కొత్తమల్లాయపాలెంలో శుక్రవారం ఎంపీడీవో స్థానిక పంచాయతీ కార్యదర్శి ఈదా వీఎస్ రెడ్డితో కలిసి ఇంటింటికీ తిరిగి చెత్త నిర్వహణపై అవగాహన కల్పించారు.

ఆలయ కార్యనిర్వాహణాధికారులదే దేవస్థాన ఆస్తుల పరిరక్షణ బాధ్యత

పెదకాకాని: దేవస్థాన ఆస్తుల పరిరక్షణ బాధ్యత ఆలయ కార్యనిర్వాహణాధికారులదేనని తిరుపతి ప్రాంతీయ సంయుక్త కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్ అన్నారు. పెదకాకాని శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానం కల్యాణ మండపంలో శుక్రవారం దేవాదాయశాఖ భూములపై ఆలయ కార్యనిర్వాహణాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర మాట్లాడుతూ.. దేవస్థాన భూములకు సంబంధించి ప్రాపర్టీ రిజిష్టర్లు, రెవిన్యూ రికార్డులు, వెబ్ ల్యాండ్ అడంగల్, 1బిలో నమోదు వంటి అంశాలపై చర్చించారు. ముఖ్యంగా దేవస్థాన ఆస్తులు కాపాడవలసిన బాధ్యత కార్యనిర్వాహణాధికారులపై ఉందని అన్నారు. కార్యక్రమములో గుంటూరు జోన్ దేవాదాయ శాఖ ఉప కమిషనర్ కె.బి శ్రీనివాస్, పెదకాకాని శివాలయం ఉప కమిషనర్ గోగినేని



మాట్లాడుతున్న తిరుపతి ప్రాంతీయ సంయుక్త కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్

లీలాకుమార్, గుంటూరు జిల్లా సహాయ కమిషనర్ ఎ.మాధవి, పల్నాడు జిల్లా డీఈఓ అచ్యుత్, సహాయ కమిషనర్లు టి.సుభద్ర, కె.రేఖ, రెండు జిల్లాల కార్యనిర్వాహణాధికారులు, మేనేజర్లు పాల్గొన్నారు.

హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పొన్నూరు: టీడీపీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ప్రోద్బలంతోనే మన్నవ గ్రామ సర్పంచ్ బొనిగల నాగమల్లేశ్వరరావుపై హత్యా ప్రయత్నం జరిగిందని వైఎస్సార్ సీపీ నాయకులు ఆరోపించారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు చింతలపూడి మురళీకృష్ణ అధ్యక్షతన నాయకులతో సమావేశం నిర్వహించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. పొన్నూరులో గతంలో టీడీపీ నిర్వహించిన మినీ మహానాడులో స్థానిక ఎమ్మెల్యే నరేంద్ర హత్యా రాజకీయాలను ప్రోత్సహించే విధంగా మాట్లాడారని ఆరోపించారు. నేరపూరిత చర్య హత్యకు ప్రేరేపించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రను కేసులో ఏ1గా నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు నల్లమోతు రూత్ రాణి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆకుల వెంకటేశ్వరావు, ఎంపీపీ భవనం పద్మలీల, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు ప్రసాద్, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు మరియా రాణి, ఇంటిలెక్చువల్ ఫోరం అధ్యక్షులు నల్లమోతు రవీంద్రబాబు, షేక్ నాజర్, దేవరకొండ గోపి, షేక్ మౌలాలి, రుద్రపాటి నాగేశ్వరరావు, కాలింత సుబ్బారావు పాల్గొన్నారు.

హత్యారాజకీయాలను మానుకోవాలి

పెదకాకాని: కూటమి ప్రభుత్వం నాయకులు హత్యారాజకీయాలు మానుకోవాలని మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు ముడియాల మల్లికార్జునరెడ్డి అన్నారు. పొన్నూరు మండలంలోని మన్నవ గ్రామ సర్పంచి బొనిగల నాగమల్లేశ్వరరావుపై గురువారం టీడీపీ గూండాలు హత్యాయత్నానికి పాల్పడిన సంగతి విధితమే. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు, స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రలు హత్యా రాజకీయాలను పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో శాంతి భద్రతలు అదుపుతప్పాయన్నారు. మన్నవ గ్రామ సర్పంచిపై దాడిలో ఎమ్మెల్యే హస్తం ఉన్నట్లు స్పష్టమవుతుందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఇప్పటికే సుమారు 800 హత్యలు, 2,500 హత్యాయత్నాలు, 500 మంది సోషల్ మీడియా యాక్టివిస్టులపై అక్రమ కేసులు నమోదయ్యాయన్నారు. నియోజకవర్గ గ్రీవెన్స్‌సెల్ అధ్యక్షుడు శివాబత్తుని దయానంద్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను కేవలం ఓటు బ్యాంక్‌గానే వాడుకుంటుందని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు తాడిబోయిన వేణుగోపాల్, పార్టీ నాయకులు మురికిపూడి చంద్రశేఖర్, గద్దల రాజేష్, చాగంటి మురళీమోహనరెడ్డి, పల్లె నరేష్, పొందుగల కమల్, బండ్లమూడి బాసుకిరణ్, సుంకర కృష్ణారెడ్డి, వీర్ల వీరాంజనేయులు, పెరుమాళ్ల అనిల్, పద్మాకర్, పెద్దిపాగ ప్రాన్సిస్, విజయ్‌బాబు, కాలింత రమేష్, షేక్ జాని, అన్నపురెడ్డి రాజశేఖరరెడ్డి, లంకపల్లి శ్రీనివాస్, బందెల ఉదయ్‌శంకర్, ఉల్లంగుల శ్రీనివాసరావు, యడ్లపల్లి రమేష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు ముడియాల మల్లికార్జునరెడ్డి

అనుమతులు లేని విత్తనాలు విక్రయిస్తే చర్యలు

ప్రత్తిపాడు: రైతులకు అనుమతులు లేని విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి షేక్ సుగుణ భేగం హెచ్చరించారు. ప్రత్తిపాడుతో పాటు గొట్టిపాడులోని విత్తన దుకాణాల్లో శుక్రవారం ఏవో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విత్తన డీలర్ల లైసెన్సులు, ఇన్‌వాయిస్‌లు, స్టాక్ రిజిస్టర్లు, బిల్ పుస్తకాలను ఆమె పరిశీలించారు. విత్తనాలు ఎక్కడి నుంచి కొనుగోలు చేస్తున్నారన్న విషయాన్ని దుకాణాల యాజమానులను అడిగి తెలుసుకున్నారు. రోజూ కచ్చితంగా స్టాక్ బోర్డు, ధరల వివరాలను దుకాణం ఎదుట ప్రదర్శించాలని ఆదేశించారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్‌కు అర్హత ఉండి.. జాబితాల్లో పేర్లు లేని రైతులు స్థానిక రైతు సేవ కేంద్రంలో సంప్రదించాలని సూచించారు.



విత్తనాల నిల్వలను పరిశీలిస్తున్న ఏవో సుగుణ భేగం

మాజీ సీఎం రోశయ్యకు నివాళులు

ప్రత్తిపాడు: దివంగత మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని ప్రత్తిపాడులో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వేణుగోపాల స్వామి ఆలయం వద్ద ఉన్న స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాల ఎదుట రోశయ్య చిత్రపటానికి సంఘ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్థిక మంత్రిగా చేపట్టిన సంస్కరణలు, ముఖ్యమంత్రిగా ఆయన రాష్ట్రానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు మట్టా వెంకటేశ్వర్లు, సూరె లక్ష్మీనారాయణ, దోగుపర్తి శ్రీనివాసరావు, బంధం వెంకట్రావు, అరవపల్లి వెంకటేశ్వరరావు, గ్రంధి వెంకటరమణ, మద్ది రవి తదితరులు పాల్గొన్నారు.



రోశయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘ నాయకులు